విశాలాంధ్ర గుంటూరు జిల్లా

టీడీపీశ్రేణుల సైకిల్ ర్యాలీ

విశాలాంధ్ర-గుంటూరు : యువగళం సారధి నారా లోకేష్ జన్మదిన వేడుకలు తూర్పు నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ మొహ్మద్ నసీర్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి భారీ సైకిల్ ర్యాలీ నిర్వహించారు. నసీర్ మాట్లాడుతూ లోకేష్ రాష్ట్ర ప్రజలకు మేలు చేయాలని యువగళం పాదయాత్రను మొదలుపెట్టారని, అన్ని వర్గాల ప్రజలను కలుస్తూ వారి సమస్యలను అవగాహన చేసుకుని ప్రజానాయకుడిగా రాటుతేలారని అన్నారు. నేడు 175 నియోజకవర్గాల్లో కూడా ప్రజలు నారా లోకేష్‌కు నీరాజనాలు పలుకుతున్నారని, చంద్రబాబు నాయుడు నాయకత్వం లోకేష్ దిక్సూచితో రాబోయే రోజుల్లో రాష్ట్రం అగ్రగామిగా నిలువబోతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో చిట్టిబాబు, జాగర్లమూడి శ్రీనివాస్, కార్పొరేటర్లు అశోక్, భారతి, సమత, దయారత్నం, హఫీజ్, హుదూస్, లక్ష్మి, సురే శ్రీను, జబిఖాన్, ఆనంద్, శ్రీను నాయక్, వేములకొండ శ్రీను, వెలచూరి కిరణ్, జమీర్, కొనకళ్ళ సత్యం, గుడిపల్లి వాణి, నరసింహారావు, శంకర్, ఆంజనేయ ప్రసాద్, మల్లెంపూడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారులకు అల్పాహారం అందజేత

విశాలాంధ్ర-తాడేపల్లి: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినం సందర్భంగా మంగళవారం తాడేపల్లి పట్టణ పరిధిలోని 5వ వార్డు(యానాది కాలనీ)లోని అంబేద్కర్ నగర్‌లో టీడీపీ తాడేపల్లి పట్టణ బీసీ సెల్ కార్యనిర్వహక కార్యదర్శి గంధం సురేష్ ఆధ్వర్యంలో 100 మంది చిన్నారులకు అల్పాహారం పంపిణీ చేశారు. గుంటూరు వాణిజ్య విభాగం కార్యనిర్వాహక కార్యదర్శి చోంగల హరినాథ్(మాస్టర్), టీడీపీ మహిళా నాయకురాలు సిహెచ్ లత, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు చల్లా శ్రీను, ప్రధాన కార్యదర్శి దామర్ల దుర్గారావు, నియోజకవర్గ బీసీ సెల్ ఉపాధ్యక్షులు గోలి శౌరి, టీడీపీ 5వ వార్డు అధ్యక్షులు వేసుపోగు, పృథ్వీరాజ్, తెలుగు యువత నియోజకవర్గ కార్యనిర్వాహక కార్యదర్శి నక్క నవీన్ రాజా తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజుకు 'గుడ్ మార్నింగ్ మంగళగిరి'

విశాలాంధ్ర-మంగళగిరి: నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జ్ ఇంచార్జ్ గంజి చిరంజీవి చేపట్టిన బృహత్తర కార్యక్రమం 'గుడ్ మార్నింగ్ మంగళగిరి' 2వ రోజు మంగళవారం ఆత్మకూరు గ్రామంలో ఉదయం నిర్వహించారు. ఆయన గ్రామంలో పర్యటిస్తూ ప్రజలను ఆకట్టుకుంటున్నారు. గ్రామంలో రచ్చబండ వద్ద స్థానికులతో కలిసి అల్పాహారం తీసుకున్నారు. పేద బడుగు బలహీన వర్గాల కుటుంబాలకు ఎంతో మేలు చేసిన మన అందరి జగన్‌మోహన్ రెడ్డికి రానున్న ఎన్నికల్లో తమ పూర్తి మద్దతు ప్రకటించాలని కోరారు. ఎక్కడి నుంచో వచ్చి మన ప్రాంతంలో మనపై పెత్తనం చేద్దాం అనుకుంటున్న నాయకులను తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు బొమ్మ శివరామిరెడ్డి, సాంబి రెడ్డి, జాలాది నాగేశ్వరరావు, మాన్యం నాగేశ్వర రావు, మంగళగిరి పట్టణ నాయకులు మునగాల మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

లోకేష్‌ను లక్ష ఓట్ల మెజారిటీతో గెలిపిస్తాం

విశాలాంధ్ర-మంగళగిరి : నగరంలోని ఎంఎస్ఎస్ భవన్‌లో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి అనంతరం కార్యాలయంలో కేక్ కట్ చేశారు. టీడీపీ పట్టణ రూరల్ అధ్యక్షులు దామర్ల రాజు, తోట పార్థసారథి, గుత్తికొండ ధనుంజయ్ రావు, సంక బాలాజీ గుప్తా తదితరులు పాల్గొన్నారు. అలాగే పెదవడ్లపూడి సెంటర్‌లో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి జవ్వాది కిరణ్ చంద్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. రానున్న ఎన్నికల్లో నారా లోకేష్‌ను లక్ష ఓట్ల మెజారిటీతో మంగళగిరి ఎమ్మెల్యేగా గెలిపిస్తామని టీడీపీ గుంటూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు అన్నారు. లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళగిరిలోని శ్రీ కృష్ణ చైతన్య వృద్ధుల ఆశ్రమంలో టీడీపీ నేత విన్నకోట శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా హాజరైన పోతినేని శ్రీనివాసరావు అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మంగళగిరి పట్టణ ఉపాధ్యక్షుడు గోవాడ దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

లోకేష్ మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలి

ప్రముఖ స్త్రీల వైద్య నిపుణురాలు డాక్టర్ రాజకుమారి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : స్థానిక అరండల్‌పేటలో ఉన్న టీడీపీ జిల్లా కార్యాలయంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ 40వ పుట్టిన రోజు వేడుకలు టీడీపీ జిల్లా అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ప్రముఖ స్త్రీల వైద్య నిపుణురాలు డాక్టర్ శనక్కాయల రాజకుమారి పాల్గొని కేక్ కట్ చేశారు. భవిష్యత్‌లో లోకేష్ మరిన్ని పుట్టిన రోజు వేడుకలు జరుపుకోవాలని ఆమె ఆకాంక్షించారు. కార్పొరేటర్లు పోతురాజు సమత, భారతి, అశోక్, అన్నాబత్తు ని జయలక్ష్మి, జిల్లా అధ్యక్షురాలు దాసరి జ్యోతి, అర్బన్ అధ్యక్షురాలు తిరువ ళ్లూరి పద్మావతి, నన్నపనేని విజయలక్ష్మి, వజ్రాల లక్ష్మి, వెంకట మహాలక్ష్మి, సత్యవాణి, గుడిపల్లి వాణి, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నెహ్రూనికేతన్ విద్యార్థినికి గిన్నిస్‌బుక్ ప్రశంసాపత్రం

విశాలాంధ్ర-తెనాలి : బోస్‌రోడ్డులోని నెహ్రూనికేతన్ ఇంగ్లీషు మీడియం పాఠశాలలో ఏడోతరగతి చదువుతున్న ఎం.లక్ష్మీ కార్తిక గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్‌రికార్డ్స్ వారి ప్రశంసా పత్రాన్ని పొందింది. గతేడాది డిసెంబర్ 24న హైదరాబాద్ గచ్చిబౌలి అథ్లెటిక్ స్టేడియంలో భారత్ ఆర్ట్స్ అకాడెమీ ఆధ్వర్యంలో కూచిపూడి వైభవం పేరిట 'లార్జెస్ట్ కూచిపూడి డ్యాన్స్ లెసన్' పేరుతో ఏక కాలంలో ఏడు నిమిషాలపాటు 3, 783 మంది కళాకారులు కూచిపూడి బృంద నృత్యాన్ని జేశారు. ఈ నృత్యాంశానికి గిన్నిస్‌బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్‌లో స్థానం లభించింది. ఈ నేపథ్యంలో మహాబృంద నృత్యంలో పాల్గొన్న నెహ్రూనికేతన్ విద్యార్థిని లక్ష్మీ కార్తికకు గిన్నిస్‌బుక్ ఆఫ్ రికార్డ్స్ వారు కళాకార్ బుక్ ఆఫ్ రికార్డ్స్ పేరుతో ధ్రువపత్రాన్ని, జ్ఞాపికను పంపగా నెహ్రూనికేతన్ ఎండి మురళీకాంత్ వి దాసరి మంగళవారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో లక్ష్మీ కార్తికకు అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, బాలబాలికలు పాల్గొన్నారు.

జిల్లాలో 2,86,466 లబ్ధిదారులకు ఆసరా : కలెక్టర్

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: వైఎస్సార్ ఆసరా క్రింద నాలుగో విడతగా జిల్లాలో రూ.247.22 కోట్లను 29,392 స్వయం సహాయక సంఘాలలోని 2,86,466 మంది లబ్ధిదారులకు నియోజకవర్గాలు, మండలాల వారీగా రెండు వారాలలో వారి ఖాతాలకు నేరుగా జమ చేస్తారని కలెక్టర్ ఎం.వేణుగోపాల్ రెడ్డి తెలిపారు. మంగళవారం ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అనంతపురం జిల్లా ఉరవకొండ నుంచి వరుసగా నాలుగవ ఏడాది వైయస్సార్ ఆసరా క్రింద రూ.6,394.83 కోట్ల ఆర్థిక సాయాన్ని 7,98,395 స్వయం సహాయక పొదుపు సంఘాల్లోని 78,94,169 మంది లబ్ధిదారుల ఖాతాల్లో కంప్యూటర్ బటన్ నొక్కి జమ చేసిన కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారాన్ని గుంటూరు కలెక్టరేట్ ఎస్.ఆర్.శంకరన్ హాల్ నుండి కలెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, శాసన సభ్యులు కిలారి వెంకట రోశయ్య, రాష్ట్ర కుమ్మరి, శాలివాహన కార్పొరేషన్ చైర్మన్ పురుషోత్తం, కృష్ణ బలిజ, పూసల సంక్షేమము, అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ కోలా భవాని మణికంఠ, డీఆర్డీఏ, మెప్మా ప్రాజెక్ట్ డైరెక్టర్లు హరిహరనాథ్, వెంకట నారాయణ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఏప్రిల్‌లో అందించాల్సిన నాలుగవ విడత వైఎస్సార్ ఆసరా నిధులను రానున్న ఎన్నికల దృష్ట్యా జనవరిలోనే అందించడం జరిగిందన్నారు. ప్రభుత్వం సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకొని వృద్ధిలోకి రావాలని అన్నారు. అనంతరం రూ.247.22 కోట్ల చెక్కును లబ్ధిదారులకు అందజేశారు.

వచ్చే ఎన్నికల్లో వైసీపీ గల్లంతు: రవీంద్ర

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: రాబోయే ఎన్నికల్లో ప్రజల్లో వచ్చే తిరుగుబాటు సునామీలో వైసీపీ అడ్రస్సు గల్లంతు అవుతుందని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర (నానీ) తెలిపారు. మంగళవారం తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదినాన్ని పురస్కరించుకొని కోవెలమూడి రవీంద్ర ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ స్థానిక బృందవాన్ గార్డెన్స్ సెంటర్ నుండి ప్రారంభించి అరండల్ పేట బ్రిడ్జి, రమేష్ హాస్పటల్, కలెక్టర్ ఆఫీస్ రోడ్డు, గుజ్జనగుండ్ల సెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గుజ్జనగుండ్లలో భారీ కేక్‌ను కట్ చేసారు. ప్రత్యేక ఆకర్షణగా పార్టీ నేతలు పసుపు హెల్మెట్లు నిలిచాయి. ప్రతి వాహన చోదకుడికి హెల్మెట్ ఏ విధముగా రక్షణ కల్పిస్తుందో, అదే విధంగా టీడీపీ, జనసేన అధికారంలోకి వస్తే ప్రజలకు అదే విధముగా రక్షణ కల్పిస్తాయని, యువనేత నారా లోకేష్ యువతకు స్ఫూర్తిగా రాజకీయాల్లోకి వచ్చి, ప్రత్యర్థుల నుండి అనేక అవమానాలు ఎదుర్కొని, నేడు రాష్ట్ర రాజకీయాల్లో మలుపు తిప్పే స్థాయికి చేరుకోవటం తమకు గర్వకారణమన్నారు. కార్యక్రమంలో పార్టీ నేతలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అంగన్వాడీల ఘనవిజయం

విశాలాంధ్ర-తెనాలి : 42 రోజులు సుదీర్ఘ సమ్మె, బహుముఖ పోరాటాలు, ఆందోళనలు, నిరవధిక నిరాహారదీక్షలతో అంగన్వాడీలు విజయం సాధించారు. 3 రకాలైన డిమాండ్స్ వేతనాలు పెంపుదల, సర్వీస్ కండిషన్స్ మెరుగు పరిచేందుకు, రిటైర్‌మెంట్ వయస్సు పెంపుదల, ప్రమోషన్ల ఫ్రింజ్ బెనిఫిట్స్, ఇన్సూరెన్స్ సౌకర్యం, సర్వీసులో ఉండగా చనిపోతే వారసులకు ఉద్యోగం, సంక్షేమ పథకాలు వర్తింపు, సమ్మె కాలానికి వేతనాలు చెల్లింపు, అన్ని రకాల కేసులు రద్దు చేయుటకు ప్రభుత్వం అంగీకరించిందని ఇది అంగన్వాడీల ఘన విజయం అని చెప్పారు. సమ్మె పోరాటానికి మద్దతు తెలిపిన సంఘీభావ నిధి ఇచ్చి సహకరించిన కార్మిక సంఘాలకు, రాజకీయ పార్టీలకు, ప్రజా సంఘాలకు, ఉద్యోగ ఉపాధ్యాయ, పెన్షనర్స్, స్వచ్ఛంద సంస్థలకు, అధికారులకు, మీడియా ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమ్మె చరిత్ర పుటల్లో నిలుస్తుందని చెప్పారు. కార్యక్రమంలో అంగన్వాడీలు, సిఐటియూ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నేతాజీకి గంజి నివాళి

విశాలాంధ్ర-మంగళగిరి : స్వాతంత్ర సమరయోధులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా పాత మంగళగిరిలో గల నేతాజీ విగ్రహానికి ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గంజి చిరంజీవి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు బి.నర్సయ్య, కె.ఉదయ భాస్కరరావు పాల్గొన్నారు.

జనసేన కార్యాలయంలో: మంగళగిరి నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో నేతాజీ చిత్రపటానికి జనసేన పార్టీ నాయకులు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంటీఎంసీ జనసేన పార్టీ అధ్యక్షులు మునగపాటి వెంకట మారుతీ రావు, నాయకులు బి.కోమలి, షేక్ సుభాని, ఎస్.నాగేశ్వరరావు, వి.శ్రీనివాసరావు, జి.మధు తదితరులు పాల్గొన్నారు.

వైద్య ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఏపీ మెడికల్ ఎంప్లా యిస్ యూనియన్ సమస్యలు తక్షణమే పరిష్కరించాలని ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూని యన్ (ఏపీ ఎంఈయూ)రాష్ట్ర అధ్యక్షులు వడ్డె బాలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర సంఘం పిలుపు మేరకు మంగళవారం గుంటూరు ప్రభుత్వ సమగ్ర (జీజీహెచ్)ఆసుపత్రి ఆవరణలో ఉన్న ఏపీ మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయం ముంగిట వైద్య ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వడ్డె బాలయ్య మాట్లాడుతూ సీపీఎస్ రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. గత రెండు సంవత్సరాలుగా ఉన్న సరెండర్ జీతం ఎన్‌క్యాష్‌మెంట్ బిల్లు వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న జీపీఎఫ్ లోన్ అడ్వాన్స్, పార్ట్ ఫైనల్ పేమెంట్, ఏపీ జీఎల్ఐ లోన్లను తక్షణమే చెల్లించాలని, 12వ పీఆర్సీ నివేదిక ఆలస్యం అయినందున మధ్యంతర ఉపశ మనం(ఐఆర్)36శాతం మంజూరు చేయాలన్నారు. జూన్ 2014 నుంచి ఇప్పటి వరకు నియమితులైన కాంట్రాక్ట్ ఉద్యోగులందరినీ క్రమబద్ధీరణ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జీజీహెచ్ బ్రాంచ్ అధ్యక్షులు కె.వేంకటేశ్వరరావు, బ్రాంచ్ కోశాధికారి కె.వెంకట కృష్ణ, ఉపాధ్యక్షులు వి.నాగరాజు, ఆర్.రవిశంకర్, సహాయ కార్యదర్శులు బి.కుమార్ రాజా, ఆర్.కోటేశ్వరరావు, సీహెచ్.కృష్ణ, బీజే బాలాజీ, పి.ఏడుకొండలు, కె.ఎలీషా, తదితరులు పాల్గొన్నారు.

రాజధానిలో కదంతొక్కిన తెలుగు తమ్ముళ్లు

విశాలాంధ్ర-తుళ్ళూరు : రాజధాని ప్రాంతంలోని తుళ్లూరులో తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. లోకేష్ జన్మదినం సందర్భంగా మండల తెలుగు యువత ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అంబేద్కర్ విగ్రహంకి పూలమాల వేసి నివాళులర్పించారు. తులసి థియేటర్ సెంటర్ వద్ద దామినేని శ్రీనివాసరావు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో తుళ్లూరు మండల తెలుగు యువత అధ్యక్షులు మూల్పూరి నరేష్, తుళ్లూరు మండల అధ్యక్షులు దనేకుల సుబ్బారావు, రాష్ట్ర తెలుగు యువత పుట్టి రామచంద్రరావు, తెలుగు రైతు సంఘం నాయకులు నూతలపట్టి రామారావు, మాజీ తెలుగు యువత అధ్యక్షులు కొమ్మినేని నాని, గ్రామ తెలుగు యువత అధ్యక్షులు మామిళ్లపల్లి శివ, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నేతాజీ స్ఫూర్తితో మరో పోరాటానికి సిద్ధమవుదాం

విశాలాంధ్ర-గుంటూరు : నాటి బ్రిటీష్ పాలకులకు మించి నియంతృత్వ పాలన సాగిస్తున్న వైసీపీ కబంధ హస్తాల్లోంచి రాష్ట్రాన్ని విముక్తి చేసేందుకు స్వాతంత్ర్య సమరయోధులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్ఫూర్తితో మరో స్వాతంత్ర్య పోరాటానికి సిద్ధమవ్వాలని నగర జనసేన పార్టీ అధ్యక్షుడు నేరేళ్ళ సురేష్ ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం చంద్రబోస్ జయంతి సందర్భంగా 18వ డివిజన్‌లోని అడపా బజార్‌లో ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి జయంతి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నేరేళ్ళ సురేష్ మాట్లాడుతూ వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రాష్ట్ర ప్రజలు తమ వాక్ స్వతంత్ర్యాన్ని, భావ స్వేచ్ఛను కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ళ హరి మాట్లాడుతూ అహింసావాదంతో స్వరాజ్యాన్ని సాధించవచ్చంటూ మహాత్మాగాంధీ ఒకవైపు పోరాడుతుంటే సాయుధ, ఆయుధ పోరాటంతోనే బ్రిటీష్ పాలకులను దేశం నుంచి తరిమికొట్టాలని పోరాడిన గొప్ప వీరుడు నేతాజీ అంటూ కొనియాడారు. కార్యక్రమంలో చింతా రాజు, సోమి ఉదయ్, ఎర్రబోతు శ్రీనివాసు, స్వరూప, అడపా హేమంత్, బాలకృష్ణ, పులిగడ్డ గోపి, బందెల నవీన్, సయ్యద్ షర్ఫుద్దీన్, కొలసాని బాలకృష్ణ, పులిగడ్డ నాగేశ్వరరావు, గుగ్గిళ్ళ సురేష్, శాంతి, గంగాదేవి నాగేశ్వరరావు పాల్గొన్నారు.

స్వర్ణకారుల జీవితాల్లో లోకేష్ వెలుగులు

విశాలాంధ్ర-మంగళగిరి : స్వర్ణకారులకు నారా లోకేష్ ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తూ, వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నారని శ్రీ లక్ష్మీనరసింహ గోల్డ్ స్మిత్ వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు గుంటి నాగరాజు అన్నారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, శ్రీ లక్ష్మీ నరసింహ గోల్డ్ స్మిత్ వెల్ఫేర్ సొసైటీ అధినేత నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం షరాఫ్ బజార్‌లో గుంటి నాగరాజు ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. 800 మంది స్వర్ణకారులకు అన్నదానం నిర్వహించారు. లక్ష్మీ నరసింహ గోల్డ్ స్మిత్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులకు రూ.3 లక్షల ప్రమాద బీమా చేయించారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య, మంగళగిరి పట్టణ అధ్యక్షులు దామర్ల రాజు, నాయకులు గుత్తికొండ ధనుంజయ రావు పాల్గొన్నారు.

కిరణ్ ఆధ్వర్యంలో లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-తాడేపల్లి : టీడీపీ తాడే పల్లి మండల మాజీ అధ్యక్షులు కొమ్మా రెడ్డి కిరణ్ ఆధ్వర్యంలో మంగళవారం నారా లోకేష్ జన్మదినం సందర్భంగా టీడీపీ కేంద్ర కార్యాలయంలో 1100 కేజీల కేక్‌ను లారీపై ఏర్పాటు చేసి తన అభిమానాన్ని చాటుకున్నారు. కేక్‌ను టీడీపీ నాయకులు ధూళిపాళ్ల నరేంద్ర, నక్క ఆనందబాబు, కాల్వ శ్రీనివాసులు, కళా వెంకట్రావు, కొమ్మారెడ్డి కిరణ్ కట్ చేశారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, తాడేపల్లి మండల మాజీ అధ్యక్షులు కొమ్మారెడ్డి కిరణ్ సంయుక్త ఆధ్వర్యంలో గుండిమెడ, కొలనుకొండకు చెందిన పది మంది చిరు వ్యాపారులకు మంగళగిరి టీడీపీ కేంద్ర కార్యాలయం వద్ద చిరు వ్యాపారులకు 10 బడ్డీ కొట్లు అందజేశారు.

వల్లభనేని వెంకట్రావు ఆధ్వర్యంలో

విశాలాంధ్ర-తాడేపల్లి : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మ దినం సందర్భంగా మంగళవారం తాడే పల్లి పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్య క్షులు వల్లభనేని వెంకట్రావు ఆధ్వర్యంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కె.మహాలక్ష్మి, ఓలేటి రాము, కేళి వెంకటేశ్వరరావు, చిన్నపోతుల సుబ్బారావు, ఇట్టా భాస్కర్, కాటాబత్తి నిర్మల, అద్దంకి మురళి, జుంజు మరియదాసు, గొర్ల వేణుగోపాల్ రెడ్డి, దానబోయిన సుందర్రావు యాదవ్, కళ్ళం బాపిరెడ్డి, బెజ్జం రామకృష్ణ, దర్శి హరికృష్ణ, బుదాల రవికుమార్, గోలి శౌరి, కొరపాటి విజయ్ కుమార్, పోతాబత్తిన శీను, షేక్ నాగుల్ మీరా, మద్దసాని ఈశ్వరి, తాడిపోయిన భాస్కర్, నక్క నవీన్ రాజా, వినుకొండ నవీన్, చల్లా శీను, జి.నాగేశ్వరరావు, కొట్టే శీను, అన్నెం కుసుమ తదితరులు పాల్గొన్నారు.

బోస్ పోరాటం స్ఫూర్తిదాయకం

విశాలాంధ్ర-పెదనందిపాడు : భారత స్వాతంత్ర్య పోరాట వీరుడిగా, నాయకుడుగా, ఆజాద్ హింద్ పౌజ్ వ్యవస్థాపకుడుగా, భారత జాతీయ సైన్యాధినేతగా భారత స్వాతంత్రం కోసం సుభాష్ చంద్రబోస్ పోరాటం చేసిన తీరు స్ఫూర్తిదాయకమని ఎస్టీయూ గుంటూరు జిల్లా పూర్వ అధ్యక్షులు గేరా మోహనరావు అన్నారు. భారతదేశ స్వాతంత్రం కోసం పోరాడిన గొప్ప వ్యక్తి నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని, ఆయన ప్రజలందరీ హృదయాల్లో చిరస్మరణీయులుగా ఉన్నారని అన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి సందర్భంగా పెదనందిపాడు, శాఖా గ్రంధాలయంలో గ్రంధాలయ నిర్వహకురాలు పి.సుభాషిని ఆధ్వర్యంలో సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి ఉపాధ్యాయులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉపాధ్యాయులు గారపాటి రమేష్, ఏ.సురేష్, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-గుంటూరు కార్పొరేషన్: జిల్లా టీడీపీ కార్యాలయంలో మంగళవారం మాజీ మంత్రి, ఆ పార్టీ జాతీయ

ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర, ప్రత్తిపాడు నియోజకవర్గ ఇంచార్జి బూర్ల రామాంజనేయులు, నగర పార్టీ అధ్యక్షుడు దేగల ప్రభాకర్ తదితరులు హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో తెలుగు మహిళలు, జి.జి.హెచ్ వద్ద మారం కిషోర్, మిర్చియార్డ్ వద్ద బత్తుల జాన్ సైదా ఆధ్వర్యంలో కేక్‌కటింగ్‌లు, అన్నదానాలు నిర్వహించారు.

ఎంపీ జయదేవ్ కార్యాలయంలో..

లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా ఎంపీ జయదేవ్ కార్యాలయంలో గుంటూరు పశ్చిమ, ప్రత్తిపాడు నియోజకవర్గ ఇన్‌చార్జులు కోవెలమూడి రవీంద్ర, బూర్ల రామాంజనే

యులు, నగర పార్టీ అధ్యక్షుడు దేగల ప్రభా కర్ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేశారు. వారు మాట్లాడుతూ ప్రభుత్వ దుర్మార్గాలపై గళమెత్తి యువగళంగా మొదలై ప్రజాగళంగా మారి నాయకులు, కార్యకర్తల్లో ధైర్యం నింపిన నారా లోకేష్ తెగువ మరుమలేమని కొనియాడారు. మద్దిరాల మ్యాని, కొమ్మినేని కోటేశ్వరావు, మానం శ్రీనివాస్, నజీర్, ముజీబ్, శ్రీరామ్ ప్రసాద్, రావిపాటి సాయి కృష్ణ, వట్టిచెరుకూరు మండల పార్టీ అధ్యక్షులు పూర్ణ చంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

రావిపాటి సాయికృష్ణ ఆధ్వర్యంలో : టీడీపీ పార్టీ ప్రధాన కార్యదర్శి యువనేత నారా లోకేష్ 40వ జన్మదినం పురస్కరించుకొని గుంటూరు జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ ఆధ్వర్యంలో స్థానిక బృందావన్ గార్డెన్స్ అందుల దివ్యంగుల వసతి గృహంలో కేకు కటింగ్, అల్పాహార, మధ్యాహ్నం అన్నదాన

కార్యక్రమం నిర్వహించారు. సాయి కృష్ణ మాట్లాడుతూ ఆంధ్ర రాష్ట్ర భవిష్యత్ కోసం యువనేత నారా లోకేష్ పడ్డ కష్టం స్ఫూర్తితో మరో స్వతంత్ర పోరాటానికి యువత విద్యార్థి లోకం సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.

కార్యకర్తలకు సంక్షేమ నిధి ఘనత లోకేష్‌దే

విశాలాంధ్ర-గుంటూరు : టీడీపీ కార్యకర్తలకు సంక్షేమ నిధి ఏర్పాటు చేసిన ఘనత నారా లోకేష్‌కే దక్కుతుందని ఆ పార్టీ నగర అధ్యక్షులు దేగల ప్రభాకర్ అన్నారు. నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని అర్బన్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. అనంతరం శ్రీనగర్‌లోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ప్రభుత్వ హాస్పిటల్ వద్ద అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా దేగల మాట్లాడుతూ నేటి యువతకు లోకేష్ ఆదర్శమన్నారు. యువగళం పాదయాత్ర ద్వారా కష్టాల్లో ఉన్న ప్రజలకు, కార్యకర్తలకు అండగా నేనున్నానంటూ భరోసా ఇచ్చిన నేత నారా లోకేష్ అని కొనియాడారు. భవిష్యత్‌తరాలకు మార్గదర్శకంగా, పార్టీకి దిక్సూచిగా నిలుస్తారని అన్నారు. కార్యక్రమంలో కొత్తూరి వెంకట్, తాడివాక సుబ్బారావు, మల్లెంపూడి శ్రీను, బెల్లా వెంకటేశ్వర్లు, యర్రగోపు నాగేశ్వరరావు, సైదయ్య, సౌపాటి రత్నం, మారం కిషోర్, షేక్ ఫిరోజ్, చింతకాయల రామారావు, నిశంకరరావు అమర్నాథ్, ఎద్దల రమేష్, ఓర్సు శ్రీనివాసరావు, పొన్నెగంటి శ్రీను, గంట కిరణ్, కొండెపు శేఖర్, గంగులూరి నవీన్, రాయవరపు బాబురావు పాల్గొన్నారు.

డ్రైవర్ల అప్రమత్తతోనే సుఖ ప్రయాణం

విశాలాంధ్ర-గుంటూరు: ప్రయాణీకులను సుఖంగా, భద్రంగా గమ్యం చేర్చాలన్నా, రోడ్డు ప్రమాదాలను నివారించాలన్నా డ్రైవర్ల అప్రమత్తతోనే సాధ్యమవుతుందని తెనాలి డివిజన్ ఆర్టీవో ప్రసాద్ అన్నారు. విజ్ఞాన్స్ యూనివర్సిటీలో మంగళవారం విజ్ఞాన్స్ ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో 35వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథిగా విచ్చేసిన తెనాలి డివిజన్ ఆర్టీవో ప్రసాద్ మాట్లాడుతూ డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడుపరాదని, రాష్ డ్రైవింగ్, సెల్‌ఫోన్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ వంటి నేరాలను చేయకూడదన్నారు. విద్యా సంస్థలలో పనిచేసే డ్రైవర్లు మరింత అప్రమత్తతో పాటు పరిమితికి మించి విద్యార్థులను అనుమతించరాదన్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూగానీ, అధిక వేగంతో బస్సులను నడుపరాదని డ్రైవర్లను హెచ్చరించారు. అనంతరం 35వ జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలకు సంబంధించిన ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో తెనాలి మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్లు రాఘవరావ్, ఎస్‌బీ మధుసూదన్‌రావ్, జిల్లా రోడ్ సేఫ్టీ మేనేజర్ షేక్ సాదిక్, రోడ్ సేఫ్టీ డ్రైవింగ్ ట్రైనర్ జగదీష్, విజ్ఞాన్స్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్ తదితరులు పాల్గొన్నారు.

ఆలయాలు అనంత రాజకీయ ఫలదాయకం

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : ఆలయాలు అనంత రాజకీయ ఫలదాయకమని అందరూ గుర్తించాలని అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి అన్నారు. మతానికి, రాజకీయానికి ముడివేసే ప్రయత్నాలు ఎంతదూరం వెళతాయి అనేది చెప్పలేని పరిస్థితి ఉందన్నారు. స్థానిక అవగాహన సంస్థ కార్యాలయంలో 'ఈ దేశం నీది..నాది..మనందరిదీ అని అన్ని వర్గాలు అనుకోగలిగే ఏకాత్మ భావన అవసరం'అనే అంశంపై మేధావులు, విద్యావంతులు చర్చించారు. ఈ సందర్భంగా కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ ఆనకట్టలే ఆధునిక దేవాలయాలు అన్న భావన నుంచి పక్కకి జరిగి అత్యద్భుత ఆలయ నిర్మాణాలు అవసరమనే విధాన మార్పు వైపు దేశం ప్రస్తుతం ప్రయాణిస్తుందన్నారు. అయోధ్యలో రామ మందిరావిష్కరణ రోజునే పశ్చిమ బెంగాల్ సీఎం మమత బెనర్జి సర్వమత సౌభ్రాతృత్వ యాత్ర చేపట్టడం విశేషమన్నారు. విశ్లేషకులు చంద్రయ్య మాట్లాడుతూ రామ రాజ్యమంటే హిందూ రాజ్యం కాదని, ధర్మ రాజ్యమనే గాంధీ భావనను నాయకులు గుర్తుంచుకోవాలని సూచించారు. సమస్త జనుల సౌభాగ్యానికి మారుపేరుగా నిలిచిన అప్పటి రామరాజ్యం తరహాలోనే దేశాన్ని నడిపిస్తేనే సార్థకత చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగరయ్య, అవధానుల హరి, వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

కాకుమాను ధర్మసత్రం పునఃప్రారంభం

విశాలాంధ్ర-తెనాలి : అతి పురాతనమైన కాకుమాను శంకరుని ధర్మసత్రం పునఃప్రారంభం బుధవారం ఉదయం 11 గంటలకు బోసురోడ్డులో జరుగుతుందని కాకుమాను శరత్‌బాబు తెలిపారు. ఈ సత్రం గతంలో దూరతీర ప్రాంతాలకు వెళ్ళేవారికి ఎంతో ఉపయోగపడేదని తెనాలిలో ఎక్కడా లేనిది ఈ ప్రాంతంలో పూర్వీకులు కాకుమాను వారు ఏర్పరచారని శరత్‌బాబు చెప్పారు. కాకుమాను శంకరుని జీన్స్ పుణికి పుచ్చుకున్న వారి వారసులు శరత్‌బాబు ఆధునీకరణకు పూనుకొని అన్నిహంగులతో సత్రాన్ని ఏర్పాటు చేశారు. ఈ ట్రస్ట్ ద్వారా ప్రతి సంవత్సరం దానగుణశీలుడు పేదవారికి వస్త్రదానం, విద్యార్థులకు పుస్తకాలు, స్కాలర్‌షిప్‌లు, పేదలకు అన్నదానం ఏర్పాటు చేస్తున్నారు. సమాజహిత కార్యక్రమాలకు ఇతోధిక సాయం చేస్తు సత్రం కొనసాగిస్తామని చెప్పారు. తెనాలి నియోజకవర్గ శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ ప్రారంభించనున్నట్లు తెలిపారు. అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ చేసిన ఫాతిమా

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : విద్యార్థులకు ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా మంగళవారం తూర్పు నియోజకవర్గం 53వ డివిజన్ వెంగళరావు నగర్‌లో ఉన్న ప్రభుత్వ బాలకోన్నత పాఠశాలలో తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త నూరి ఫాతిమా విద్యార్థులకు ట్యాబ్‌లను అందచేశారు. ఈ సందర్భంగా నూరి ఫాతిమా మాట్లాడుతూ అంతర్జాతీయ వేదికలపై ఏపీ విద్యార్థులు ప్రతిభ కనబర్చాలనే ఉద్దేశంతో ట్యాబ్‌ల పంపిణీ కార్యక్రమాన్ని సీఎం జగన్ ప్రారంభించినట్లు తెలిపారు. ఏడాదికి రూ.620 కోట్ల వ్యయంతో రాష్ట్రంలోని 9,424 పాఠశాలల్లోని విద్యార్థులకు 4,34,185 ట్యాబ్‌లను అందించనున్నట్లు నూరి ఫాతిమా పేర్కొన్నారు. ఈ ట్యాబ్‌లలో రూ.15,500 విలువైన బైజూస్ కంటెంట్‌ను ప్రిలోడెడ్‌గా ఇస్తున్నామని, ట్యాబ్ ధర రూ.17,500తో కలిపి ప్రతీ విద్యార్థికి రూ.33వేల మేరకు లబ్ధి చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో 53వ డివిజన్ కార్పొరేటర్ దుపాటి వంశీ, వైసీపీ నాయకులు అలా కిరణ్, చిదార్ల రాజేష్, మెహబూబ్, రవిరాజ్, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-తాడేపల్లి: నారా లోకేష్ పుట్టినరోజు సందర్భంగా మంగళవారం ఉండవల్లి కరకట్ట వెంబడి చిగురు అనాథ ఆశ్రమంలో గుంటూరు పార్లమెంటు తెలుగు రైతు అధ్యక్షులు కళ్ళం రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో అనాథ చిన్నారులకు అన్నదానం నిర్వహించారు. ముందుగా చిన్నారుల సమక్షంలో కేక్ కట్ చేసి లోకేష్‌కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. టిడిపి నాయకులు కొమ్మారెడ్డి కిరణ్, కళ్ళం గోవింద్ రెడ్డి, జంగాల వెంకటేష్, కాశిం ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

CHANGE OF NAME

I, S CHAKRAVARTHI LAKKARAJU (Old Name), S/o. LAKKARAJU SIVA RAO, R/o. Flat No.10, Vaibhav Apartments, 2/2 Brodipet, Guntur, Guntur District - 522002, have changed my name to LAKKARAJU SRINIVASA CHAKRAVARTHY. Hereafter my name is known as LAKKARAJU SRINIVASA CHAKRAVARTHY.

విశాలాంధ్ర పల్నాడు జిల్లా

నారా లోకేష్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పిడుగురాళ్ల : టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు పట్టణ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో గురజాల నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు నెకరికంటి శివ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ తెలుగు యువత అధ్యక్షులు పాటిబండ్ల శ్రీహరి, పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పాండురంగ శ్రీను, మండల కన్వీనర్ గండికోట వెంకటేశ్వర్లు, జనసేన పట్టణ, మండల కన్వీనర్ కామిశెట్టి రమేష్ తదితరులు పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ, మండల తెలుగుదేశం, జనసేన నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-దుర్గి: మండల కేంద్రమైన దుర్గిలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలను మంగళవారం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కేక్ కటింగ్ అనంతరం లోకేష్‌కు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పులిహెూర పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మేకల హరి, భీమా అంజి, సూరె క్రిష్ణ, ఆరె నీలేం ద్ర, మహబాష, మేకల రామయ్య, కొంగల మణికంత, భీమా వెంకటేశ్వర్లు, దేవిరెడ్డి నాగేంద్రబాబు, మొగిలి పుల్లారావు, వేల్పుల నరేష్, సుంకర శ్రీనివాసరావు, సత్తార్, తురకా కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-పెదకూరపాడు : వైసీపీ పాలనలో దగాపడ్డ ఆంధ్ర రాష్ట్రాన్ని కాపాడేందుకు యువగళం పాదయాత్రతో అధికార పార్టీ నేతల్లో వణుకు పుట్టించిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శ నారా లోకేష్ 41వ జన్మదిన వేడుకలను పెదకూరపాడు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. 41వ జన్మదిన సందర్భంగా 41 కేజీల భారీ కేక్ కట్ చేశారు. నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కొమ్మాలపాటి శ్రీధర్‌ను 25 వేలకు పైగా మెజార్టీతో గెలుపొందేలా ప్రతి తెలుగు తమ్ముడు అహర్నిశలు కృషి చేయాలని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అర్తిమల్ల రమేష్ కోరారు. లోకేష్ జన్మదినం పురస్కరించుకుని ఎన్నారై మాగులూరి భాను ప్రకాష్ లగడపాడు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న భావన ఋషి స్వామి గుడికి రూ.50 వేలు విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో బెల్లంకొండ రాంగోపాల్‌రావు, వడ్లమూడి అప్పారావు, మద్దినేని సత్యం, గుడిపూడి చిన్నరాజు, మద్దిరాల గంగాధర్, మోదుగుల చంద్రం, కోరంపల్లి నరేంద్ర, నెల్లూరి మల్లికార్జున్, మక్కెన సాగర్, అజ్మల్లా, మలాట్ రఫీ, గుంటుపల్లి కోటేశ్వరరావు, వెల్లలచెరువు సురేష్, జాగర్లమూడి రఘు, కామేశ్వరరావు, గుడిపూడి బాబు, కంచర్ల సుధాకర్, బోడపాటి సుకుమార్, వీరపనేని మురళి, గంగినేని చిన్న, పరుచూరి పూర్ణచంద్రరావు, సరిపూడి నాగేశ్వరరావు, కోరంపల్లి వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర-వినుకొండ: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ జన్మదిన వేడుకలు వినుకొండలో నియోజకవర్గ తెలుగు యువత బొడేపుడి శంకర్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు హాజరయ్యారు. ఈ సందర్భంగా మొదట నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన లోకేష్ బాబు పుట్టినరోజు వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. అనంతరం వినుకొండ మండలం విఠంరాజుపల్లి బదిరుల పాఠశాలలో విద్యార్థుల సమక్షంలో కేక్ కట్ చేసి భోజన వసతి కల్పించి జీవి ఆంజనేయులు చేతుల మీదగా భోజనాన్ని వడ్డించారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు రొట్టెలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జీవి ఆంజనేయులు మాట్లాడుతూ లోకేష్ బాబు ప్రజలకు చేస్తున్న సేవలు ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. రానున్న ఎన్నికల్లో అందరూ సమిష్టిగా పనిచేసే వినుకొండ నియోజకవర్గంలో టిడిపి జెండాను అత్యధిక మెజార్టీతో ఎగురవేద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు లగడపాటి శ్రీనివాసరావు, నలబోలు శ్రీను, చింతా గంగయ్య, వీరగంధం ఆనంద్, యూత్ జాని, మేదా అశోక్, మేదరమెట్ల అనీల్. కాసి, నర్రా కిశోరే, ప్రశాంత్, ఎల్.ఐ.సి నాగి, పి.వి.సురేష్ బాబు, గడిపుడి విశ్వనాధం, దుళ్ల నాగార్జున, విద్యార్థి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టీడీపీ అధికారంలోకి రావాలని పూజలు

విశాలాంధ్ర-వినుకొండ: వచ్చే సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ ఘన విజయాన్ని సాధించి మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు తిరిగి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయాలని, పల్నాడు జిల్లా టీడీపీ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు జీవీ ఆంజనేయులు భారీ మెజారిటీతో ఎమ్మెల్యేగా గెలిచి రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ప్రముఖ పుణ్యక్షేత్రమైన కడప అమీన్ పీర్ దర్గాలో ప్రత్యేక పూజలు జరిపించి ప్రసాదాన్ని జీవీ ఆంజనేయులుకు అందించారు. పట్టణ పార్టీ యువ నాయకుడు ఎస్.కె జానీ వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

పల్నాడు జిల్లా వైసీపీకి కోలుకోలేని దెబ్బ

- పార్టీకి, పదవికీ రాజీనామా చేస్తున్నట్లు ఎంపీ శ్రీకృష్ణదేవరాయలు సంచలన ప్రకటన
- ఇప్పటికే జిల్లాలో పలువురు అధికార పార్టీ ఎమ్మెల్యేలపై అసమ్మతి సెగలు

విశాలాంధ్ర బ్యూరో-పల్నాడు జిల్లా : నరసరావుపేట పార్లమెంట్ మెంబర్ లావు శ్రీకృష్ణదేవరాయలు వైసీపీ సభ్యత్వానికి, ఎంపీ పదవికి రాజీనామా చేస్తున్నట్లు మంగళవారం ప్రకటించారు. గత నెల రోజులుగా నరసరావుపేట ఎంపీ అభ్యర్థి ఎంపికపై వైసీపీ అధిష్టానం తర్జనభర్జనలు పడుతున్నట్లు సమాచారం. నరసరావుపేట పార్లమెంటుకు కృష్ణదేవరాయలను తప్పించి మరో అభ్యర్థిని ఎంపిక చేయాలని అధిష్టానం ఆలోచిస్తున్నట్లు, ఈ మేరకు కృష్ణదేవరాయలు కూడా సమాచారం ఇచ్చినట్లు తెలిసింది. దీంతో కృష్ణదేవరాయలు గత నెల రోజులుగా అధిష్టానంపై కినుక వహించారు. వైసీపీ అధిష్టానం గత నాలుగు విడతలు ప్రకటించిన అభ్యర్థులు తన పేరు లేకపోవడంతో కృష్ణదేవరాయలు మనస్థాపానికి గురై తీవ్ర నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. శ్రీకృష్ణదేవరాయలు దూరం కావటం ఆ పార్టీకి తీరని నష్టం కలిగిస్తుంది. ఎలా అనగా ఉమ్మడి గుంటూరు జిల్లాలో గత సార్వత్రిక ఎన్నికల్లో నరసరావుపేట పార్లమెంట్ స్థానం నుంచి ఎంపీ అభ్యర్థిగా పోటీ చేసిన శ్రీకృష్ణదేవరాయలు పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోటీ చేసిన ఎమ్మెల్యే అభ్యర్థులు గెలుపు కోసం అవసరమైనంత ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అంతేకాకుండా తన గెలుపు కోసం పెద్దఎత్తున ఖర్చు చేశారు. దీంతో నరసరావుపేట పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎమ్మెల్యేలు విజయం సాధించారు. రానున్న ఎన్నికల్లో కూడా శ్రీకృష్ణదేవరాయలు ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తే తమకు ఆర్థికంగా సహకరిస్తారని జిల్లాలోని ఎమ్మెల్యేలు ఆశిస్తున్నారు. ఈ నేపథ్యంలో శ్రీకృష్ణదేవరాయులను నరసరావుపేట పార్లమెంటు నుంచి పోటీ చేయించాలని అధిష్టానానికి ఎమ్మెల్యేలందరూ విజ్ఞప్తి చేశారు. అయినా అధిష్టానం ఎటూ తేల్చకపోవటం, ప్రస్తుతం రాష్ట్రంలో, జిల్లాలో మారుతున్న రాజకీయ సమీకరణల నేపథ్యంలో శ్రీకృష్ణదేవరాయలు వైసీపీకు గుడ్ బై చెబుతూ సంచల నిర్ణయం తీసుకున్నారు. త్వరలో మరో సంచలన నిర్ణయాన్ని ప్రకటించబోతున్నట్లు సమాచారం.

వైసీపీలో అసమ్మతి పోరు...

పల్నాడు జిల్లాలోని పలు నియోజకవర్గాల్లో అధికార వైసీపీలో ఎమ్మెల్యేలపై అసమతి నివురు కప్పిన కప్పిన నిప్పులా ఉంది. నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిపై అసమతి వర్గం బాహాటంగా తమ వ్యతిరేకతను ప్రకటించింది. ఈ మేరకు గోపిరెడ్డి వద్దు - జగనన్న ముద్దు నినాదంతో తాడేపల్లి ప్యాలెస్ వద్ద వైసీపీ అసమ్మతి నాయకులు ధర్నా నిర్వహించారు. మరోవైపు సత్తెనపల్లి నియోజకవర్గం నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్న మంత్రి అంబటి రాంబాబును వ్యతిరేకిస్తూ నియోజకవర్గంలో పెద్దఎత్తున అసమతి వర్గం సమావేశాలు నిర్వహిస్తుంది. వినుకొండ నియోజకవర్గంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడుకు వ్యతిరేకంగా గత ఏడాదిగా అసమతి నాయకులు పావులు కదుపుతున్నారు. గురజాల నియోజకవర్గంలో ఎమ్మెల్యే కాసు మహేష్ రెడ్డికి వ్యతిరేకంగా ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి వర్గం పనిచేస్తుంది. బీసీ వర్గానికి చెందిన తనకు సీటు కేటాయించాలని ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి అధిష్టానాన్ని కోరుతున్నారు. చిలకలూరిపేట నియోజకవర్గంలో అసమతి సెగలు ఉన్నప్పటికీ అధిష్టానం ఇప్పటికే అక్కడ నుంచి మంత్రి విడుదల రజిని గుంటూరుకు పంపి అసమతిని చల్లార్చింది. గత సార్వత్రిక ఎన్నికల్లో పార్లమెంటుతో సహా ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో విజయ దంకా మోగించిన వైసీపీ పరిస్థితి ప్రస్తుతం పల్నాడు జిల్లాలో దీనవస్థలో ఉంది. పార్టీ నాయకులు, ఎమ్మెల్యేలు అధిష్టానాన్ని నమ్ముకోగా, అధిష్టానం మాత్రం వలంటీర్లను, అధికారులను నమ్ముకొని ఎన్నికలకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది.

మునిసిపల్ నిధులు స్వార్థానికి ఉపయోగించిన ఎమ్మెల్యే

- పన్నుల భారం మోపి జగన్ దోపిడీ
- జిల్లా టీడీపీ అధ్యక్షులు జీవీ విమర్శ

విశాలాంధ్ర-వినుకొండ: జగన్ రెడ్డి ప్రభుత్వం నాలుగున్నరేళ్లలో ఇంటి పన్ను, నీటి పన్ను చెత్త పన్ను అంటూ పన్నుల భారం మోపటమే కాక విద్యుత్తు చార్జీలు పెంచి సామాన్య మధ్య తరగతి ప్రజలపై పెను భారాన్ని మోపి నిలువు దోపిడీ చేశారని ఇటువంటి దగాకోరు అరాచక ప్రభుత్వాన్ని ఇంటికి సాగనంపేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు అన్నారు. వినుకొండ పట్టణంలోని ఏడవ వార్డు కౌన్సిలర్ పత్తి వేదవతి పూర్ణచంద్రరావు ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి బాబు షూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహిం చగా జీవీ హాజరై టిడిపి మినీ మేనిఫెస్టోను ఇంటింటికి తిరిగి ప్రజల వద్దకు తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవరత్నాల పేరుతో కంటితుడుపు పథకాలతో ప్రజలను మభ్యపెట్టి పరిపాలన సాగిస్తున్నారని విమర్శించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, ముస్లిం మైనారిటీ కార్పొరేషన్లు నిర్వీర్యం చేసి ఆయా వర్గాలను అన్యాయం చేశారన్నారు. అవినీతి అక్రమాలు దుర్మార్గాలను ప్రశ్నించిన వారిపై దౌర్జన్యాలు దాడులు చేయించి అక్రమ కేసులు బనాయిస్తూ రాష్ట్రంలో జగన్ రెడ్డి అరాచక పాలన సాగించారని ప్రజలకు వివరించారు. వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు పట్టణ పుర ప్రజలను నిత్యం దగా చేస్తూనే ఉన్నాడని ఎద్దేవా చేశారు. పట్టణంలోని 32 వార్డుల్లో ప్రజల మౌలిక వస్తువులకై ఖర్చు చేయాల్సిన నిధులను తన స్వార్థం కోసం ఆస్తులకు విలువ పెంచుకునేందుకు మునిసిపాలిటీ నిధులు తీసుకువెళ్లి రోడ్లు వేయించుకొని అభివృద్ధికి తూట్లు పొడిచిన ప్రజా వ్యతిరేకి ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అని అన్నారు. పట్టణంలోని అన్ని వార్డుల్లో డ్రైనేజీ, లోవోల్టేజ్, మురుగునీరు, విద్యుత్ స్తంభాలు వివిధ సమస్యలు తిష్ట వేసి ఉంటే కౌన్సిల్ సమావేశాల్లో ఆయా వార్డుల కమిషనర్లు సమస్యలు లేవనెత్తినప్పటికీ నిధులు కేటాయించకుండా ఉన్న నిధులన్నీ పక్కదోవ పట్టించి స్వార్థానికి ఉపయోగించి పౌర ప్రజలకు తీవ్ర అన్యాయం చేశారని అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల వద్ద ఒక్క సెంటు భూమి కానీ, ఒక్క రూపాయి డబ్బులు కానీ ఇవ్వకుండా బొల్లా బ్రహ్మనాయుడు పేరుతో స్టేడియం అంటూ అక్రమంగా ప్రహరీ గోడ నిర్మాణం, ప్రాంగణంలో గ్రావెల్ మట్టి నింపి కోట్ల రూపాయల మున్సిపల్ నిధులు దుర్వినియోగం చేశారన్నారు. వినుకొండ పట్టణంలో దశాబ్దాలుగా నెలకొన్న తీవ్ర తాగునీటి ఎద్దడిని దగ్గరగా చూసి నాడు శుద్ధమైన త్రాగునీటిని ప్రజలకు సరఫరా చేసి శాశ్వతంగా పరిష్కరించాలనే లక్ష్యంతో 159 కోట్లు నిధులు టిడిపి హయాంలో తీసుకురావడం జరిగిందన్నారు. తాము వినుకొండ పట్టణానికి శాశ్వత త్రాగునీటి పథకం తేవాలన్నదే లక్ష్యంగా పనిచేశామే తప్ప పుర ప్రజలను మోసం చేయాలని ఆలోచన మాకు లేదని స్పష్టం చేశారు. క్రార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ పరిశీలకులు మానకొండ శివప్రసాదరావు, జనసేన పార్టీ జిల్లా నాయకులు నిశంకర శ్రీనివాసరావు,పల్ల మీసాల దాసయ్య, సౌదాగర్ జానీ భాష పివి సురేష్ బాబు, జుజ్జూరి గీతాంజలి శ్రీనివాసరావు, పువ్వాడ కృష్ణ,పెమ్మసాని నాగేశ్వరరావు, డాక్టర్ చలపతిరావు, మక్కెనకొండలు, కుంటా గురునాథం, సాంబశివరావు, అజీజ్, కాసిం పేరా, రాజా, సుంకర శ్రీనివాసరావు ,రియల్ ఎస్టేట్ జానీ, దస్తగిరి, చిరుమామిళ్ల కోటేశ్వరరావు, లింగా రామయ్య ఆది రాములు, సోమేపల్లి శ్రీనివాసరావు,బాజీ, మన్యం ఆదిలక్ష్మి, ముప్పడి చౌడమ్మ, లక్ష్మి బసవమ్మ, అన్నపూర్ణ, భట్టుల బాలరాజు, జనసేన పార్టీ సైనికులు వీర మహిళలు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

వైసీపీ నుంచి 125 కుటుంబాలు టీడీపీలో చేరిక

విశాలాంధ్ర-వినుకొండ: పట్టణంలోని 2,12,16,29,30 వార్డుల్లో సంజయ్ గాంధీ నగర్, హనుమాన్ నగర్, నవాజ్ కుంట, మాస్టిన్ కాలనీ, అంబేద్కర్ నగర్‌కు చెందిన 125 కుటుంబాలు అధికార వైసీపీని వీడి టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా పట్టణంలోని ప్రధాన రహదారులు ముళ్ళమూరు బస్టాండ్, నరసరావుపేట రోడ్డు, చెక్‌పోస్ట్ సెంటర్, శివయ్య స్తూపం సెంటర్తో పాటు ప్రధాన వీధుల్లో భారీ ర్యాలీ నిర్వహించి కొత్తపేటలోని టిడిపి కార్యాలయం వద్దకు చేరుకున్నారు. పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు జీవీ ఆంజనేయులు, రాష్ట్ర మైనార్టీ సెల్ టిడిపి అధ్యక్షులు మౌలానా సుస్తాక్ అహ్మద్ సమక్షంలో సంజయ్ గాంధీ నగర్ 30వ వార్డు వైసిపి కన్వీనర్ బత్తుల శ్రీను, తిరుమలయ్య, మాస్టిన్ కాలనీ బాజీ, వెంకటేష్, బత్తుల నాగేశ్వరరావు ఆధ్వర్యంలో 125 కుటుంబాలు టిడిపిలో చేరగా పచ్చ కండువాలు కప్పి పార్టీలోకి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా జీవి, మౌలానా ముస్తాక్ అహ్మద్ మాట్లాడుతూ అరాచక జగన్ పాలనలో ప్రజలు అష్ట కష్టాలు పడి బతుకు పోరాటానికి అనేక అవస్థలు పడుతున్నారని అన్నారు. వినుకొండలో వైసిపి నేత అరాచక వ్యవహార శైలిపై అసంతృప్తి చెంది ప్రజలు టిడిపిలో చేరుతున్నారని తెలిపారు. జనరంజక పాలనకు చంద్రబాబు రాష్ట్రానికి శరణ్యమని ప్రజలు భావించి వచ్చే ఎన్నికల్లో జగన్ రెడ్డి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పి సాగనంపెందుకు సిద్ధంగా ఉన్నారని అన్నారు. రాష్ట్రం పురోగమన దిశగా ముందుకు సాగాలంటే భావితరాలు పది కాలాలపాటు చల్లగా ఉండాలంటే ముఖ్యమంత్రిగా చంద్రబాబును రాష్ట్ర ప్రజలు గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. జనసేన- టిడిపి సంయుక్త ప్రభుత్వం వచ్చేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో సౌదాగర్ జాని బాష, కౌన్సిలర్ గంధం కోటేశ్వరరావు, సుబ్బారావు, పట్టణ కార్యదర్శి పువ్వాడ కృష్ణ, చికెన్ బాబు, కారుపల్లి శ్రీను, పులగం శ్రీను, పి.వి.సురేష్ బాబు , లగడపాటి శ్రీను, గంగినేని రాఘవ,రియలెస్టేట్ జాని.తూమాటి కాసి.31 వార్డ్ పార్టీ ప్రెసిడెంట్ రామారావు,దావీదు,మోతమర్రు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

అమరుడు నేతాజీ

విశాలాంధ్ర-చిలకలూరిపేట : మరణం లేని అమరుడు నేతాజి సుభాష్ చంద్రబోస్ అని వైసీపీ చిలకలూరిపేట నియోజకవర్గ సమన్వయకర్త మల్లెల రాజేష్‌నాయుడు పేర్కొన్నారు. ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని మంగళవారం చిలకలూరిపేట పట్టణంలోని బ్యాంకు కాలనీలో ఉన్న వైసీపీ ఎన్నికల కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లెల రాజేష్‌నాయుడు, పార్టీ నాయకులు నేతాజీ సేవలను గుర్తుచేసుకుంటూ నివాళులర్పించారు. మల్లెల రాజేష్‌నాయుడు మాట్లాడుతూ నేతాజీ తన జీవితాన్నంతా దేశం కోసం అంకితం చేశారని కొనియాడారు. 'నాకు రక్తాన్ని ఇవ్వండి ..నేను మీకు స్వాతంత్ర్యాన్ని ఇస్తాను' అంటూ స్వాతంత్రం కోసం పోరాడిన భారతదేశ కీర్తి కిరీటం... భారత్‌కు ఆయుధాలతో పోరాడటం తెలుసని ప్రపంచానికి చాటిచెప్పిన మహోన్నతుడు నేతాజి అని చెప్పారు. సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుంచి తరిమికొట్టవచ్చునని నమ్మి, అది ఆచరణలో పెట్టిన యోధుడు సుభాష్ చంద్రబోస్ అన్నారు. పార్టీ పట్టణ క్లస్టర్-1 అధ్యక్షులు పఠాన్ తలహాఖాన్, యడ్లపాడు మండల అధ్యక్షులు ఘంటా శంకర్, సీనియర్ నాయకులు విడదల హరనాథ్, తాళ్ల అంజిరెడ్డి, సింగారెడ్డి కోటిరెడ్డి, సన్నెబోయిన శ్రీనివాసరావు, మైలా రాజేష్, బురదగుంట ప్రసన్న, కౌన్సిలర్‌లు యూసుఫ్ అలి, చెమిటిగంటి పార్వతిదేవి, మునిసిపల్ మాజీ వైస్‌చైర్మన్ అబ్దుల్లా తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవమూర్తులకు విశేష అలంకరణ అర్చనలు

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక ఇందిరానగర్‌లో వేచి ఉన్న శ్రీ అలివేలు మంగ పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో మంగళవారం శ్రీ అయోధ్య క్షేత్ర శ్రీ బాల రామచంద్రుని ప్రతిష్ట కార్యక్రమం పురస్కరించుకొని ఆలయంలో వేంచేసి ఉన్న శ్రీ సీతారామ లక్ష్మణ హనుమాన్ సమేత ఉత్సవమూర్తులకు విశేష అలంకరణ అర్చనలు నిర్వహించారు. శ్రీరామ నామ సంకీర్తన ఏకహ భక్తిశ్రద్ధలతో మరియు హనుమాన్ చాలీసా పారాయణాలు చేస్తూ రామ నామమున ఆవరణలో నేలపై పూలతో మరియు దీపాలతో జైశ్రీరామ్ వాక్యాన్ని అలంకరించి పారాయణాలు చేశారు అనంతరం శ్రీరాములు వారితో ఆలయం చుట్టూ ఊరేగింపు నిర్వహించారని ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాసుల శ్రావణ్ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు రెడ్డి బంగారయ్య, సెక్రటరీ అచ్యుత కృష్ణ సుబ్బారావు, కాలా రామకోటేశ్వరరావు, శ్రీ వెంకటేశ్వర సేవాదళ సభ్యులు, సేవకులు, భక్తులు పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

వృద్ధులకు వస్త్రాలు, పండ్లు పంపిణీ

విశాలాంధ్ర-వినుకొండ: విశ్రాంత ఉద్యోగుల సేవా సంఘం వారి ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలోని వెల్లటూరు రోడ్డులో ఉన్న గుమ్మడి వృద్ధాశ్రమంలోని వృద్ధులకు నూతన వస్త్రములతో పాటు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ సంఘం చేపడుతున్న సేవా కార్యక్రమాలను వివరించారు. మరియు నారాయణ రావు, అవ్వారు కోటేశ్వరరావు, సిహెచ్ రఘు మాట్లాడుతూ గుమ్మడి వృద్ధాశ్రమం నిర్వాహకులు గుమ్మడి వెంకటశ్వరావు దంపతులు నిరుపేద, అనాథ, వృద్ధులకు చేస్తున్న సేవను కొనియాడుతూ అభినందించారు. ఎల్లప్పుడూ మా సహాయ, సహకారాలు ఉంటాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వై .వి. సుబ్బయ్య శర్మ, రాము, ఎన్ నాగేంద్రుడు, ఎ.రామలింగేశ్వర రావు, శేషయ్య, ఎం.వి శర్మ తదితరులు పాల్గొన్నారు.

సెల్ టవర్ నిర్మాణం నిలిపివేయాలి

విశాలాంధ్ర-చిలకలూరిపేట : పట్టణంలోని 32వ వార్డు భవనారుఋషి నగర్, ఏఎంజీ దగ్గర సుగాలికాలనీ నివాస ప్రాంతంలోని గల దుర్గమ్మ దేవాలయం ప్రక్కన నివసించుచున్న జల్లెడ రామ్మోహనరావు ఇంటిపైన జియో సెల్ టవర్ నిర్మాణం ఏర్పాటు చేస్తున్నారు. దీన్ని నిలుపుదల చేయాలని కోరుతూ మంగళవారం మున్సిపల్ కమిషనర్ సిహెచ్ గోవిందరావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ గతంలో వార్డు ప్రజలు, పలు సంఘాల నాయకులు అడ్డుకోవడం జరిగిందని, అధికారులు ఈ విషయంపై స్పందించటముతో సెల్ టవర్ నిర్మాణం నిలుపుదల చేశారని ఈ సందర్భంగా నాయకులు గుర్తుచేశారు. మరలా రెండు రోజుల నుంచి అర్ధరాత్రి పనులు చేస్తున్నారని, దీనివలన ప్రజల అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని, తక్షణమే సెల్ టవర్ నిర్మాణం నిలుపుదల చేయాలన్నారు. కొంతమంది స్వార్థ ప్రయోజనాల కోసం సెల్ టవర్ నిర్మాణం జరుగుతుందని, నిలుపుదల చేయకపోతే వార్డు ప్రజలతో ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏపీ గిరిజన సంఘాల ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు బి.శ్రీను నాయక్, చేనేత విభాగం పల్నాడు, బాపట్ల, ప్రకాశం జిల్లాల రీజినల్ కోఆర్డినేటర్ అవ్వారు అన్నపుశెట్టి, బిట్ర నాగాంజనేయులు, బి.శ్రీను నాయక్ తదితరులు పాల్గొన్నారు.

రాజీవ్ సెంటర్ పరిశీలించిన ఎంపీలు

విశాలాంధ్ర-మంగళగిరి : నగరంలోని రాజీవ్ సెంటర్‌లో రోడ్ మ్యాప్‌ను రాజ్యసభ సభ్యులు విజయ్ సాయి రెడ్డి, మోపిదేవి వెంకటరమణ మంగళవారం పరిశీలించారు. ఈ నెల 31వ తేదిన మంగళగిరి నగరంలో సాధికార సభ నిర్వహించునున్న నేపథ్యంలో రోడ్డు మ్యాప్‌ను పరిశీలన చేశారు. అనంతరం విజయసాయి రెడ్డి మాట్లాడుతూ మంగళగిరిలో వైసీపీ అభ్యర్థి గెలుపు ఖాయమన్నారు. మంగళగిరిలో చేసిన అభివృద్ధే మాకు ఓట్లు పడతాయి. రాష్ట్ర విభజన చేసి రాష్ట్రాన్ని మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ ఎప్పుడో చచ్చిపోయిందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ గురించి మాట్లాడాల్సిన అవసరం మా పార్టీకి లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు, వైసీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గంజి చిరంజీవి, బీసీ సంక్షేమ సంఘం గుంటూరు జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్, చిల్లపల్లి మోహన్‌రావు పాల్గొన్నారు.

'జయహో బీసీ' జయప్రదం చేయండి

విశాలాంధ్ర-పెదకూరపాడు: మండలంలో ఈ నెల 26న జరిగే జయహెూ బీసీ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని తెలుగుదేశం పార్టీ బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్ పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని లగడపాడు, కనిగండ్ల గ్రామాలలో కరపత్రాలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వంలో అమలు చేసిన బిసి సంక్షేమ పథకాలను రద్దు చేసి, రూ.76 వేల కోట్ల బీసీ నిధులను దారిమళ్లించిన ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి బీసీల ద్రోహి అని విమర్శించారు. నాలుగున్నర సంవత్సరాలలో రూ.76 వేల కోట్ల బీసీ సబ్ ప్లాన్ నిధుల్ని దారి మళ్లించి బీసీ సాధికారితను మంటగలిపారన్నారు. రాష్ట్ర శాలివాహన సాధికార కమిటీ సభ్యులు మోదుగుల చంద్ర శేఖర్, మండల బీసీ సెల్ అధ్యక్షులు కోరంపల్లి సరేంద్రబాబు, అనుముల వెంకట్రావు, వేదులాపరపు వీరయ్య, కోరంపల్లి వెంకటరామయ్య , నాగరాజు, సత్యనారాయణ, శ్రీనివాసరావు తదితర బీసీ నాయకులు పాల్గొన్నారు.

చంద్రన్న పెళ్లి కానుక సమర్థంగా అమలు చేస్తాం

విశాలాంధ్ర-నాదెండ్ల : రాష్ట్రంలో తమ ప్రభుత్వం రాగానే గతంలో క్రైస్తవులకు అందించిన చంద్రన్న పెళ్లి కానుక పథకాన్ని పూర్తి పారదర్శకంగా, సమర్థంగా అమలు చేస్తామని మాజీ మంత్రి, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. దరఖాస్తు చేసుకున్న వారందరికీ త్వరితగతిన ఆ ప్రయోజనం అందే సరళమైన విధానం తీసుకువస్తామని అన్నారు. నాదెండ్ల మండలం కనపర్రులోని చారిత్రక ఆర్‌సీఎం చర్చి వార్షిక మహోత్సవంలో ప్రత్తిపాటి పుల్లారావు పాల్గొన్నారు. పునీత, జోసప్ప కల్యాణ నిశ్చితార్థంలో ఆయన పాల్గొన్నారు. టీడీపీ నాయకులతో కలిసి చర్చిలో ప్రత్తిపాటి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో క్రైస్తవులకు మేలు చేయాలని నిజమైన చిత్తశుద్ధితో పనిచేసిన పార్టీ తెలుగుదేశం, ఆ దిశగా మనసు పెట్టి పనిచేసిన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మాత్రమే అన్నారు. అన్ని మతాలను సమానంగా గౌరవించడంలో తెలుగుదేశం పార్టీ ముందుంటుందన్నారు. క్రీస్తు బోధనలు ఆచరిస్తే ఈ ప్రపంచంలో ఈర్ష్య, అసూయ, ద్వేషం, స్వార్థం, ఇతరుల పట్ల అసహనం అనేవి ఉండనే ఉండవన్నారు. ఏసుక్రీస్తు ఆశీస్సులతో ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

మట్టి ఖర్చులకు ఆర్థిక సాయం

విశాలాంధ్ర-అమరావతి : మండలంలోని పొందుగుల గ్రామంలో మెలకా కోటేశ్వరరావు(75) గుండెపోటుతో మంగళవారం మరణించారు. విషయం తెలుసుకొన్న డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ వారి కుటుంబానికి సానుభూతి తెలియజేశారు అలాగే మట్టి ఖర్చులు నిమితం రూ.5 వేలు ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో మల్లాది, పొందుగల గ్రామాల తెలుగుదేశం పార్టీ నాయకులు కోటేశ్వరరావు భౌతికాయానికి నివాళులర్పించారు.

ఆర్‌సీఎం విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర-పెదకూరపాడు : నియోజకవర్గ స్థాయిలో మంగళవారం 'జాతీయ ఓటర్ల దినోత్సవం' సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీ లలో ఆర్‌సీఎం హైస్కూల్ పాటిబండ్ల విద్యార్థులు ప్రతిభను కనబరి చారు. వ్యాసరచనలో ద్వితీయ బహుమతి బి.కోటేశ్వరమ్మ, డ్రాయిం గ్‌లో షేక్ హస్మత్ ప్రథమ స్థానం సాధించారు. వీరంతా పల్నాడు జిల్లా స్థాయిలో జరిగే పోటీలలో పాల్గొననున్నారు. ఈ కార్యక్రమంలో పాఠ శాల హెచ్ఎం, సీనియర్ ఉపాధ్యాయులు కాసు నాగభూషణ్ రెడ్డి, కె.కోటేశ్వరరావు, కేవీ రమణ, శివ, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మహిళా న్యాయమూర్తి బాధ్యతలు

విశాలాంధ్ర-వినుకొండ: స్థానిక జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో నూతనంగా మహిళా న్యాయమూర్తి అయిన మహతి మంగళవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. గతంలో న్యాయమూర్తి యు.రామ్మోహన్ ప్రమోషన్‌పై బదిలీ అవ్వగా నరసరావుపేట న్యాయమూర్తి ప్రవళిక ఇప్పటివరకు ఇన్చార్జిగా వ్యవహరించారు. నూతన న్యాయమూర్తి పదవి బాధ్యతల స్వీకరణ సందర్భంగా వినుకొండ బార్ అసోసియేషన్ అధ్యక్షులు చాగంటి వీరాంజనేయ చౌదరి అధ్యక్షతన గౌరవ నూతన న్యాయమూర్తికి స్థానిక కోర్టు బిల్డింగ్‌లో పరిచయ వేదిక ఏర్పాటు చేశారు. ఇందులో బార్ అసోసియేషన్ కార్యవర్గం వైస్ ప్రెసిడెంట్ సీతా రామాంజనేయులు, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పలువురు పాల్గొన్నారు.

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి గురజాల వారి కోర్టు నందు
E.P.24/2021 in O.S.102/2018

బిట్వీన్ :
కర్నాటి పుల్లారెడ్డి (డైడ్)
కర్నాటి హనుమాయమ్మ వగైరా ... - D.Hrs.
వర్సెస్
వల్లభరాజు సత్యనారాయణరాజు (డైడ్)
వల్లభరాజు రామకృష్ణరాజు ఇంకొకరు – J.Drs.

To,
J.Dr No:2 - వల్లభరాజు రామకృష్ణరాజు, తండ్రి సత్యనారాయణరాజు, హిందు 35 సంవత్సరములు, వ్యవసాయం, R/o. ఇంటి నెం.3-33, కాట్రపాడు గ్రామం, H/o. మాదినపాడు, దాచేపల్లి మండలం,
J.Dr No:3 - వల్లభరాజు రామకృష్ణరాజు, తండ్రి సత్యనారాయణరాజు, హిందు, 32 సంవత్సరములు, వ్యవసాయం, R/o. ఇంటి నెం.3-33, కాట్రపాడు గ్రామం, H/o. మాదినపాడు, దాచేపల్లి మండలం.

మీ ఇరువురిపై గురజాల సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు E.P.24/2021 దాఖలు చేయబడి, మీకు ఎన్ని మార్లు నోటీసులు ఆర్డర్ వేసిననూ మీరు తీసుకోనందున ది.07-02-2024వ తేదీన ఉదయం 10:30 గంటలకు మీరు కోర్టు వారి ఎదుట స్వయంగా గాని లేదా వకీలు గారి ద్వారా గాని హాజరై మీ ఆక్షేపణలను తెలియజేయని యెడల మీ పరోక్షమందు పై E.P తీర్మానించబడునని ఇందుమూలముగా తెలియజేయడమైనది.
వాయిదా తేదీ : 07-02-2024.

సి.హెచ్ రామిరెడ్డి, ఎన్ శ్యామలాదేవి
D.Hrs. తరపు న్యాయవాదులు
గురజాల, సెల్ : 9441409796.

మహారాజశ్రీ సీనియర్ సివిల్ జడ్జి గురజాల వారి కోర్టు నందు
E.P.20/18 in O.S.No.265/13

బిట్వీన్ :
శానంపూడి సాంబశివారెడ్డి - D.Hr
మరియు
బండి రామకృష్ణ మోహన్ రెడ్డి – J.Dr

పై నెంబరు E.P నందు J.dr కు చెందిన ఈ దిగువ షెడ్యూలు ఆస్తిని ది.5/02/2024న ఉదయం 10:30 గంటలకు, శ్రీ కోర్టు వారి ఎదుట వేలం వేయుటకు నిర్ణయించినారు. కనుక ఆసక్తి కలిగిన పాటదారులు ఉదయం 10:30 గంటలకు శ్రీ కోర్టు వారి ఎదుట హాజర్ అయ్యి కోర్టు వారి నిబంధనల మేరకు వేలం పాటలో పాల్గొన వచ్చును.
షెడ్యూలు : గుంటూరు జిల్లా (ప్రస్తుతం పలనాడు జిల్లా), నరసరావుపేట రిజిస్ట్రేషన్ జిల్లా, పిడుగురాళ్ల సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు, పిడుగురాళ్ల మండలం కామేపల్లి గ్రామంలోని సర్వేనెంబర్ 529/2A1B నందు ఇంటి ప్లాటు నెం: 37కు హద్దులు : తూర్పు : 25 అడుగుల వెడల్పు గల బజారు, దక్షిణం : బండి రామచంద్రారెడ్డి స్థలం, పడమర : ఆలేటి వెంకట గంగాధరరావు స్థలం, ఉత్తరం : లింగా లక్ష్మీకోటమ్మ స్థలం. విస్తీర్ణం 200 చదరపు గజములు.
D.Hr. విలువ ....రు.5,00,000/-
అమీనా విలువ ... రు.8,00,000/-
వేలం తేది. 05-02-2024
ఫర్ దర్ హియరింగ్ : 12-02-2024

చల్లా రామిరెడ్డి, D.Hr. తరపు న్యాయవాది
గురజాల. సెల్ : 9441409776.

బహిరంగ ప్రకటన

యడ్లపాడు మండలం, మద్రిపాలెం గ్రామంలో డి.నెం. 2/3లో య. 0.41 సెంట్లు భూమిలో దాసనేని దామోదర్ గారి కుమారుడు శ్రీహరి గారు వ్యవసాయం చేసుకొని జీవనం సాగించుచున్నారు. ఆ భూమిని వెబ్‌ల్యాండ్ అడంగల్ నందు చేర్చుటకు యం.ఆర్.ఓ. గారికి అర్జీ పెట్టుకొనగా కనుక సదరు భూమిని ఆన్‌లైన్‌లో నమోదు చేయడమైనది. సదరు విషయమై ఏవైనా అభ్యంతరములు యున్న యెడల శ్రీయుత తహశీల్దార్, ఎడ్లపాడు వారి ఎదుట ఈ పత్రిక ప్రకటన ప్రచురించిన తేది నుండి 10 రోజుల లోగా వారి ఆక్షేపణలను వ్రాత పూర్వకముగా నమోదు చేయమని తెలియజేయడమైనది.

పబ్లిక్ నోటీసు

నా క్లయింటు పాతకోట యోగయ్య @ పెద యోగయ్య, S/o.చిన మస్తాన్, R/O. నరగాయపాలెం గ్రామం, వినుకొండ మండలం, పల్నాడు జిల్లా అను వారి నుండి తగు సమాచారం పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు నరగాయపాలెం గ్రామ సర్వే నెం. 183/2 నందు 72.86 చ.గ.ల ఖాళీ స్థలము యొక్క లింక్ దస్తావేజు వినుకొండ సబ్-రిజిస్ట్రార్ నెం. 8876/2018 తేది.28.12.2018ను ఫోటోస్టాట్ కాపీలు పొందుటకు తీసుకెళ్ళు క్రమములో గురజాల పట్టణంలోని బస్టాండ్ సెంటర్ నందు ది.12.01.2024న పోగొట్టుకోవడమైనది, మా క్లయింటు సదరు దస్తావేజును ఎంత వెతికిననూ దొరికి యుండలేదు. కావున ఈ పబ్లిక్ నోటీసు ద్వారా యావన్మందికి తెలియజేయునది ఏమనగా సదరు పై చెప్పబడిన విక్రయ దస్తావేజు నెం. 8876/2018 తేది.28.12.2018 ఎవరికైనా దొరికిన యెడల ఈ నోటీసు తేదీనుండి ఏడు రోజులలోపు నా క్లయింటును వారి మొబైల్ (9652341866) ద్వారా సంప్రదించికాని లేక ఈ క్రింది చిరునామాలో సంప్రదించి అయిన ఇవ్వవలసిందిగా కోరడమైనది.

సయ్యద్ మహమ్మద్ ఖాసీమ్, అడ్వకేట్,
కొత్తపేట, వినుకొండ. సెల్:9030214799.

పబ్లిక్ నోటీసు

నా క్లయింటు అబ్బూరి భవాని, W/o. సుబ్బారావు, R/O. కనమర్లపూడి గ్రామం, శావల్యాపురం మండలం, పల్నాడు జిల్లా అను వారి నుండి తగు సమాచారం పొంది యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నా క్లయింటు వినుకొండ గ్రామ సర్వే నెం.337/A నందు 121.0 చ.గ.లలో డోర్ నెం.29-2329/30 గల ఆర్.సి.సి. దాబా ఇంటి యొక్క లింక్ దస్తావేజు వినుకొండ సబ్-రిజిస్ట్రార్ నెం. 35/2011 (4వ పుస్తకం) తేది: 18.04.2011ను ఫోటోస్టాట్ కాపీలు పొందుటకు తీసుకెళ్ళు క్రమములో గురజాల పట్టణంలోని బస్టాండ్ సెంటర్ నందు తేది. 27.12.2023న పోగొట్టుకోవడమైనది, మా క్లయింటు సదరు దస్తావేజును ఎంత వెతికిననూ దొరికి యుండలేదు. కావున ఈ పబ్లిక్ నోటీసు ద్వారా యావన్మందికి తెలియజేయునది ఏమనగా సదరు పై చెప్పబడిన విక్రయ దస్తావేజు నెం.35/2011 (4వ పుస్తకం) తేది.18.04.2011 ఎవరికైన దొరికిన యెడల ఈ నోటీసు తేది నుండి ఏడు రోజులలోపు నా క్లయింటును వారి మొబైల్ (9030434322) ద్వారా సంప్రదించికాని లేక ఈ క్రింది చిరునామాలో సంప్రదించి అయిన ఇవ్వవలసిందిగా కోరడమైనది.

సయ్యద్ మహమ్మద్ ఖాసీమ్, అడ్వకేట్,
కొత్తపేట, వినుకొండ. సెల్:9030214799.